





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మార్చి 12, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## హైదరాబాద్ టు థాయ్‌లాండ్ విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

- పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తప్పిన ప్రమాదం
- రన్‌వేను బలంగా ఢీకొట్టిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్
- 133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి పుకెట్ వెళ్లిన విమానం



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

సీఎం రేవంత్ తదితరుల హాజరు




# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి



- 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
- హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి

2లో



పర్షియన్ గల్ఫ్‌లో వాణిజ్య నౌకలపై

# ఇరాన్ దాడులు

- దుబాయ్ విమానాశ్రయం, చమురు కేంద్రాలూ లక్ష్యంగా డ్రోన్లు
- ప్రతిగా టెహ్రాన్, అణు కేంద్రాలపై ఇజ్రాయెల్-అమెరికా దాడులు
- గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత.. చమురు ధరలు 200 డాలర్లకు చేరవచ్చన్న హెచ్చరిక
- హార్మూజ్ జలసంధిలో మందుపాతర్లు.. ప్రపంచానికి ఇంధన ఆందోళన

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇజ్రాయెల్ అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం 12వ రోజుకూ కొనసాగుతుండగా, ఇరువైపులా భారీ దాడులు కొనసాగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పలు వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులకు దిగింది. యూఏఈ నౌకాశ్రయంలో ఒక కంటైనర్ నౌకపై డ్రోన్ దాడి జరగడంతో అది పూర్తిగా ధ్వంసమైనట్టు సమాచారం. దుబాయ్ అంతర్జాతీయ విమానా శ్రయంపైనా ఇరాన్ డ్రోన్ దాడులు జరిపింది. రెండు డ్రోన్లు విమానాశ్రయ ప్రాంగణంలో పేలిపోవడంతో ఒక భారతీయునితో సహా నలుగురు గాయపడ్డారు. అయితే విమానాల రాకపోకలు సాధారణంగానే కొనసాగినట్టు అధికారులు తెలిపారు. గల్ఫ్‌లోని చమురు శుద్ధి కేంద్రాలపై కూడా ఇరాన్ ఎడతెరిపి లేకుండా దాడులు కొనసాగించింది. ఇకపై బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సైనిక కమాండ్ ప్రకటించడంతో ఆందోళనలు మరింత పెరిగాయి. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను కువైట్,



## స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

- ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలు
- ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అధికారులతో మంత్రి దామోదర సమీక్ష

హైదరాబాద్:రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు

2లో

## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



- వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం నుంచి హామీ రావడంతో దీక్ష విరమణ
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో దీక్ష విరమించిన కవిత, విశారదన్ మహరాజ్

## స్విగ్గీ జొమాటోల ఆన్‌లైన డిస్కౌంట్లకు చెక్

- ప్రతి సోమవారం ఇక హోటళ్లకు సెలవు
- ఏపి స్టార్ హోటల్స్ అసోసియేషన్ నిర్ణయం
- గ్యాస్ కొరత కారణంగా పలు నిర్ణయాలు



## వెలుగుమట్లలో 'మోడల్ కాలనీ'గా ఇందిరమ్మ ఇళ్లు

- కూల్చివేత బాధితులకు ఇళ్ల స్థలాలు, మంజూరు పత్రాల పంపిణీ
- మౌలిక సదుపాయాలతో ఆధునిక కాలనీ నిర్మాణం
- డిసెంబరు 9న సీఎం చేతుల మీదుగా గృహప్రవేశాలు
- పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- బాధితులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందన్న మంత్రులు



## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి

# మానవసేవే... మాధవ సేవగా!



## 11 సంవత్సరాలుగా అనాధల ఆకలి తీరుస్తున్న సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి

ప్రతిరోజు 200 మంది అనాధ పిల్లలకు వృద్ధులకు అన్నప్రసాద వితరణ.!

ప్రతి శనివారం కర్మన్ ఘట్ హనుమాన్ దేవాలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ

ప్రతి మంగళవారం, శనివారం పాదచారి లకు చల్లని మజ్జిగ పంపిణీ

కృష్ణ గోపాల్ సేవా సమితి సేవలను ద
మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తాం- కపిల్ కుమార్ అగర్వాల్





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : మానవసేవే మాధవ సేవగా భావించి అనాధల ఆకలి తీర్చడమే లక్ష్యంగా 11 సంవత్సరాలుగా నిర్వీర్యంగా కపిల్ కుమార్ అగర్వాల్ నాయకత్వంలో కొనసాగిస్తున్న ఏకైక సంస్థ కృష్ణ గోపాల్ సేవ సమితి ప్రతిరోజు 250 మంది అనాధ బాలలకు వృద్ధులకు అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి ఆకలి తీరుస్తున్న సమస్త ప్రతి శనివారం కర్మన్ ఘట్ హనుమాన్ దేవాలయంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నారు, వేసవి తాపం నుంచి పాదచారి లకు కాస్త ఊరట కలిగించే కార్యక్రమం ప్రతి మంగళవారం, ప్రతి నేషనల్ హైవేపై వందల లీటర్ల చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు కృష్ణ గోపాల్ సేవాసమితి

కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమాలను పలువురు విద్యావేత్తల, మా కమిటీ సభ్యుల, పలువురు నాయకుల సూచన మేరకు కర్మన్ ఘట్, వనస్థలిపురం, పనామా, ప్రాంతాల తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో మా సేవా కార్యక్రమాలను త్వరలో విస్తరింప చేస్తామని తెలిపారు




# జిల్లా కేంద్రాలకు రింగురోడ్లు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వాహనాలు పట్టణాల్లోకి ప్రవేశించకుండా, సరుకు రవాణా వాహనాలు వేగంగా గమ్యస్థానాలకు చేరుకునేలా ఈ రహదారులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో రోడ్లుభవనాల శాఖ, రవాణా శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రాల చుట్టూ ఉన్న ప్రస్తుత రహదారులను అనుసంధానించి రింగురోడ్లుగా అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పట్టణాల నుంచి రింగురోడ్లకు అనుసంధానంగా రేడియల్ రహదారులు నిర్మించాలన్నారు. ఈ రహదారులను సమీపంలోని జాతీయ రహదారులతో అనుసంధానం చేసే అవకాశాలపై కూడా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే నుంచి నాగార్జునసాగర్‌కు నేరుగా చేరుకునేలా కొత్త రహదారి నిర్మాణంపై కూడా సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు (ఆర్‌ఓబీలు), అండర్‌పాసులు (ఆర్‌యూబీలు) త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన కొత్త వంతెనల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇక పర్యావరణ పరిరక్షణ దిశగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సీఎం స్పష్టం చేశారు. ఇకపై ప్రభుత్వ అవసరాల కోసం కొనుగోలు చేసే వాహనాలన్నీ ఎలక్ట్రిక్ వాహనాలే అయి ఉండాలని ఆదేశించారు. 'క్యూర్' పరిధిలో అద్దెకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే కావాలని సూచించారు. రవాణా శాఖలో అందించే సేవలన్నీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. శాఖకు చెందిన కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు లఘు చిత్రాలు రూపొందించి ప్రదర్శించాలని సీఎం సూచించారు. అదేవిధంగా శంషాబాద్ సమీపంలో ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభమయ్యే ప్రాంతంలో ఆధునిక బస్ టెర్మినల్ నిర్మించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని, సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుసంపన్న తెలంగాణకు కలిసి పయనం

## రాష్ట్ర నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరం కలిసి ముందుకు సాగాలని రాష్ట్ర నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, భారత రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తూ సుసంపన్న తెలంగాణ నిర్మాణానికి సహకరిస్తానని పేర్కొన్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో శివప్రతాప్ శుక్లా రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం గవర్నర్‌ను సీఎం, మంత్రివర్గ సభ్యులు అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా సందేశం విడుదల చేశారు. తెలంగాణ ప్రజలకు సేవ చేయడం తనకు గర్వకారణమని తెలిపారు. సాంస్కృతిక సంపద, సంప్రదాయాలు, అభివృద్ధి లక్ష్యాలతో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. ప్రజల పట్టుదల, రాష్ట్రంలోని వనరులు, అభివృద్ధి దృష్టికోణం కలిసి రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది అవుతాయని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం తెలంగాణకు ఉపయోగపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్రపతి, ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగబద్ధంగా, నిష్పక్షపాతంగా తన విధులను నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొని గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులతో కలిసి గవర్నర్ గ్రూపు ఫొటో దిగారు.

### తెలుగులో ప్రమాణ స్వీకారం

ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివప్రతాప్ శుక్లా తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలుగు భాషతో ముందుగా పరిచయం లేకపోయినా ప్రత్యేకంగా సాధన చేసి తెలుగులో ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ 'అనే నేను..' అంటూ ప్రమాణాన్ని ప్రారంభించగా, శివప్రతాప్ శుక్లా కూడా పూర్తిగా తెలుగులో ప్రమాణం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

### భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శివప్రతాప్ శుక్లా కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ ట్రస్టీ శశికళ పూర్ణకుంభంతో గవర్నర్‌కు స్వాగతం పలికారు. పూజలు అనంతరం ఆలయ నిర్వాహకులు గవర్నర్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.



# సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం

## ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ వైదిక ధర్మ సంస్థాన్ మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తోంది

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : శతాబ్దాల పురాతనమైన సోమనాథ్ జ్యోతిర్లింగ దైవిక దర్శనాన్ని అనుభూతి చెందండి.సోమనాథ్ సపర్య పూజ, ధ్యానం, సత్సంగం మరియు ప్రసాదవితరణ జరుగుతాయి. తేదీ21 మార్చి 2026, సాయంత్రం 6 గంటలకు శుభమ్ కన్వెన్షన్ సెంటర్, నాగోల్ లో జరిగే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కండి!ఈ వేడుకలకు కు ఆహ్వానించడానికి ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ హయత్ నగర్ శాఖ కార్యకర్తలు వివేకానంద మెడికల్ సెంటర్ కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయులు కొండా వెంకటేష్, మంగా, క్రియాశీల సభ్యులు నర్సింహా చారి, కార్యనిర్వాహణ అధికారి యోగి.యువన్ భువన్ విద్యార్థులూ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ టు థాయ్‌లాండ్ విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

**పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తప్పిన ప్రమాదం**

**రన్‌వేను బలంగా ఢీకొట్టిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్**

**133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి పుకెట్ వెళ్లిన విమానం**

హైదరాబాద్ నుంచి థాయ్‌లాండ్ వెళ్లిన విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగే సమయంలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం రన్‌వేను బలంగా ఢీకొట్టింది. దీనితో విమానం ముందుభాగం చక్రం దెబ్బతిన్నది. దీంతో రన్‌వేను మూసివేస్తూ విమానాశ్రయం అధికారులు నోటమ్ (నోటీస్ టు ఎయిర్ మిషన్) జారీ చేశారు. బోయింగ్ 737 మ్యాక్స్8 విమానం ఉదయం 133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 11.40 గంటలకు థాయ్‌లాండ్‌లో హార్డ్ ల్యాండ్ అయింది. అధికారులు వెంటనే సహాయక చర్యలను ప్రారంభించారు. ప్రయాణికులను విమానం నుంచి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. హార్డ్ ల్యాండింగ్ కారణంగా నోస్ ల్యాండింగ్ గేర్ దెబ్బతినడంతో విమానం రన్‌వేపై కొద్దిదూరం జారిపోయింది.

# పర్షియన్ గల్ఫ్‌లో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు

ప్రకటించాయి. ఖతర్, ఒమన్, బహ్రెయిన్‌పై కూడా ఇరాన్ దాడులు జరిపింది. ఈ పరిస్థితుల్లో యూఏఈలోని రువైస్ చమురు శుద్ధి కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేసినట్టు ప్రకటించారు. మరోవైపు ఇజ్రాయెల్‌లో టెల్ అవీవ్, జెరూసలేం సహా పలు నగరాలపై ఇరాన్ భారీగా క్షిపణులు ప్రయోగించింది. ఇక ప్రతిగా ఇజ్రాయెల్‌అమెరికా సంయుక్త దాడులు ఇరాన్‌పై కొనసాగుతున్నాయి. రాజధాని టెహ్రాన్‌తో పాటు నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై క్షిపణి దాడులు జరిగాయి. టెహ్రాన్‌లోని బ్యాంక్ సఫా భవనం తీవ్రంగా దెబ్బతిన్నట్టు సమాచారం. లెబనాన్‌లో హెజ్బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. యుద్ధ ప్రభావంతో చమురు సరఫరా దెబ్బతినడంతో అంతర్జాతీయ ఇంధన సంస్థ అత్యవసర నిల్వల నుంచి 40 కోట్ల బ్యారెళ్ల చమురును విడుదల చేయాలని నిర్ణయించింది. మరోవైపు చమురు ధరలు త్వరలో బ్యారెల్‌కు 200 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని ఇరాన్ హెచ్చరించింది. హార్మూజ్ జలసంధిలో ఇరాన్ మందుపాతర్లు అమర్చుతున్నట్టు సమాచారం రావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లలో ఆందోళనలు మరింత పెరిగాయి.

# దానం, కడియంకు ఊరట

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్‌రెడ్డి ఈ జాబితాలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మరోవైపు కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. ఆమె తరఫున కడియం శ్రీహరి ప్రచారం చేశారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం ఈ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 2024 జూలైలో బీఆర్ఎస్ నేతలు శాసనసభ స్పీకర్ వద్ద పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం ఆలస్యమవుతోందని పేర్కొంటూ బీఆర్ఎస్ 2024 డిసెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని సింగిల్ బెంచ్ స్పీకర్‌ను ఆదేశించింది. అయితే కాల పరిమితి విధించడం తగదని పేర్కొంటూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఆ ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డివిజన్ బెంచ్ తీర్పును రద్దు చేసిన సుప్రీంకోర్టు మూడు నెలల్లో అన్ని పిటిషన్లను పరిష్కరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో 2025 ఆగస్టులో స్పీకర్ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి దశలవారీగా విచారణ జరిపారు. అయితే నిర్దేశిత గడువులోగా నిర్ణయం తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టు 2025 నవంబర్ 17న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేసింది. అనంతరం దశలవారీగా పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్ తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిపై కూడా అనర్హత వర్తించదని తేల్చి చెప్పారు.

### అనర్హత పిటిషన్లు కొట్టివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

ఆరోపించారు. రాహుల్‌గాంధీ అనుమతి లేకుండా స్పీకర్ ఇలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం లేదన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కాంగ్రెస్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులు జరిగితే వెంటనే సభ్యత్వం రద్దు చేసేలా చట్టం తెస్తామని చెప్పిన రాహుల్‌గాంధీ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతలను కూడా కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్లను కూల్చివేయడం వెనుక భూ మాఫియా ఉందని ఆరోపించారు. ఈ అంశాన్ని అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రస్తావించి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. పార్టీ ఫిరాయింపులపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ హాస్యాస్పదంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన గౌరవాన్ని గుర్తుంచుకోవాలని, వారి వ్యాఖ్యలు రాజకీయ నైతికతకు విరుద్ధమని విమర్శించారు.

# తాజ్ పూర్ లో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల.!ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష– శ్రీనివాస్ పాల్గొన్నారు,అందులో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు గా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా(కలెక్టర్) గ్రామ సర్పంచ్, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితర వివిధ పాత్రలు పోషించి ఎంతో చక్కని ప్రతిభ కనపర్చి అతిధులను ఆకర్షించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా గ్రామసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ విచ్చేసి స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనపరిచారని మీరు పోషించిన ఈ పాత్రలు భవిష్యత్తులో నిజం చేసుకునే విదంగా కష్ట పడి చదవాలని,మీ మీ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవ పాత్రదారులకు జ్ఞాపికాలను అందించి పాఠశాలకు ఎల్లవేళలా తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నరేందర్ ,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, ఏ ఏ ఎం సి చైర్మన్ వరిగంటి రమ్య,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి, బీట్కూరి మహేష్, వరిగంటి మానస, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన తండాలకు శుద్ధమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి, మార్చి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం శంకర్ కొండ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బుధవారం పర్యటించారు. గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1,50 వేశ్రీబ వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తన నియోజకవర్గ పర్యటనను ఉమ్మడి గ్రామ పంచాయతీ అయిన చౌదర్పల్లి పరిధిలోని శంకర్ కొండ తండా నుంచే ప్రారంభించానని తెలిపారు. గత పర్యటనలో దాదాపు రూ.15 లక్షల వ్యయంతో సి.సి. రోడ్లు సహా పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని చెప్పారు.వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సౌకర్యం అత్యంత అవసరమని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఫ్లోరైడ్ కలుషిత నీరు, మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ప్రతి తండాలో నీటిశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలోనే శంకర్ కొండ తండాలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యభగత్, సంద్రలగడ్డ తదితర తండాల ప్రజలకు కూడా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన చెప్పారు.తండావాసుల అభిప్రాయం:ఈ సందర్భంగా తండా ప్రజలు మాట్లాడుతూ, తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రూ.15 లక్షలతో రోడ్ల నిర్మాణానికి సహకారం అందించి తండా అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.1.50 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్, మాజీ సర్పంచ్ నారాయణ, పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్, శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్, గాన్సీరామ్, రవి, గోపాల్, రత్ని, బుజ్జి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మహేశ్వరంలో ప్రజా పాలన మహేశ్వరం, సిరిగిరి పురం గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి





మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళ వారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తో కలిసి మహేశ్వరం మండలంలో మహేశ్వరం మరియు సిరిగిరి పూర్ గ్రామాలను సందర్శించారు. మొదట తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన తాసిల్దార్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూరుస్తామని తెలిపారు, వెంటనే పనులను మొదలుపెట్టాలని సూచించారు.అలాగే మండల ఇన్చార్జ్ ఎంపీడీవో తో మాట్లాడి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని ఇండ్లను గృహప్రవేశాలను చేయించాలని దీన్ని హౌసింగ్ ఏఈ మరియు ఎంపీడీవో పర్యవేక్షించాలని తెలిపారు. ఉగాది లోపు పూర్తయిన ఇండ్లను నిర్దేశించిన లక్ష్యం ప్రకారం గృహప్రవేశాలు చేయించాలని ఎంపీడీవో ని ఆదేశించారు.ఆ తర్వాత సిరిగిరి పురంలో పాలిటెక్నిక్ భవనానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు,సిరిగిరి పురం ప్రాథమిక పాఠశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. క్లాస్ రూమ్ లో ఉన్న స్మార్ట్ డిజిటల్ బోర్డ్ ట్యాబ్ లు ఇతర మౌలిక సదుపాయాలు అన్నీ ఉన్నప్పటికీ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పకపోవడంతో పాఠశాల హెడ్మాస్టర్ మరియు అధ్యాపకులకు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులకు సరైన విద్యను అందించడం లేదని దీనిపై గ్రామపంచాయతీ సర్పంచ్ బాధ్యత తీసుకొని పర్యవేక్షించాలని సూచించారు. అంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మరియు పంచాయతీ సెక్రటరీలతో సిరిగిరి పురం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కేవలం పారిశుధ్యం ఒకటే కాదని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులను చేపట్టాలని దీనికి పై ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు అంతా కలిసి వారి యొక్క ప్రణాళికారిపై ప్రగతి నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో తాసిల్దార్ కార్యాలయ డిటి నరేష్ గిరిధర్ రాజు మహేశ్వరం సిరిగిరి పురం పంచాయతీ సెక్రటరీలు సిరిగిరి పురం గ్రామపంచాయతీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 లక్షల నిధులు దుర్వినియోగం





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11 : రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో ఉన్న బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడంగ్పేట్ కార్పొరేషన్ గా ఉన్నప్పుడు విడుదల చేసిన 40 లక్షల నిధులు దుర్వినియోగం జరిగాయని పాఠశాల ముందు బడంగ్పేట్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ బాలాపూర్ డివిజన్ కు బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాత్రూంల నిర్మాణం కోసం రూ.40 లక్షల నిధులు మంజూరైనప్పటికీ, వాటికి తగిన పనులు జరగలేదని,స్థానిక నాయకులు మరియు కాంట్రాక్టర్ తో కలిసి, శిథిలావస్థకు చేరుకున్న భవనానికి కేవలం నామమాత్రపు మరమ్మత్తులు చేసి నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు.ఈ విషయమై శంషాబాద్ జోనల్ కమిషనర్, బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారుపీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం కింద పాఠశాల అభివృద్ధి కోసం మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే లక్షల రూపాయల బిల్లులు వేసి నిధులు స్వాహా చేశారన్న బడంగ్పేట్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణ తెలిపారు ఈ వ్యవహారంలో పాఠశాల ఉపాధ్యాయుడు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.నిధుల వినియోగంపై ప్రశ్నించగా, పాఠశాల ఉపాధ్యాయుడు రామానుజన్ రెడ్డి స్పష్టత లేని, పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని,పాఠశాల అభివృద్ధి పేరుతో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, విజిలెన్స్ విభాగం తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కొంతం ప్రకాష్ రెడ్డి నవారు శ్రీనివాస్ రెడ్డి సహకార బ్యాంకు డైరెక్టర్లు కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్ మహిళా మోర్చా నాయకురాలు పద్మజ, కావ్య, అరుణ, రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులు మోతిలాల్ నాయక్ సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి జగదీశ్వర్ రాజు బిట్టు కళ్లెం మురళీధర్ రెడ్డి రామాచారి యాదిరెడ్డి క్యారాగారి అరవింద్ తీగల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ చారి గిరి శ్రీను నాయక్ అంతడుపుల మహేందర్ ఆంజనేయులు రాహుల్ ప్రవీణ్ కిరణ్ శివ సతీష్ నందా మరియు బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి క్లీన్ చీట్ ఇవ్వడం రాజ్యాంగాన్ని పరిహాసించడమే

## - స్పీకర్ నిర్ణయం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య

## -- గుండగాని మధు గౌడ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ జి ప్రసాదరావు క్లీన్ చీట్ ఇవ్వడం రాజ్యాంగాన్ని పరిహాసించడం, ఈ నిర్ణయంతో ఆయన గౌరవాన్ని దిగజార్చుకున్నారని అన్నారు, బీసీ సంఘం యువజన విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండగాని మధు గౌడ్, దానం నాగేందర్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బీఫామ్ పై ఎంపీగా పోటీ చేసిన విషయం అధికారికంగా సాక్షాలతో సహా ఉన్నప్పటికీ స్పీకర్ క్లీన్ చీట్ ఇవ్వడం అంటే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమే అని అన్నారు, కాంగ్రెస్ బీఫారంతో ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేసిన తన కూతురు తరపున కడియం శ్రీహరి స్వయంగా కాంగ్రెస్ కండువా వేసుకొని ఎన్నికల ప్రచారంలో చేసిన విషయం సాక్షాత్కారాలతో సహా ఉన్నది స్పీకర్ నిర్ణయం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగాను రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థలను ప్రతిష్టను మంటగలిపేలా ఉందని అన్నారు, స్పీకర్ తాజా నిర్ణయంతో రాజ్యాంగ అధికారంలో ఉన్న వారి చెప్పు చేతల్లో ఉంటుందని వాదనకు బలంగానే నిరూపించారని తెలిపారు



# జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ గా కాటిపెల్లి గంగారెడ్డి నియామకం....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ ఇటిక్యాల గ్రామ నాయకులు, మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ గా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా వారికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, సామల వేణు, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వేల్పుల జీవరత్నం పదవ విద్యార్థులకు పరీక్ష పాడ్ లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆలూరు సర్పంచ్ నల్లాల స్వామి పదవ తరగతి విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి, మంచి ఫలితాలతో పుట్టిన గ్రామానికి, చదివిన పాఠశాలకు, విద్యనిచ్చిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమంలు అహుతులను ఆలరించాయి. నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మన్, రమేష్, వినోద్, నరహరి, శంకర్, గ్రామ పెద్దలు నల్లాల శేఖర్, చిలుక సంజీవ్ పాల్గొన్నారు.



# ఈ నెల 15న బహుజన - చలో బడంగ్ పేట్ బహుజన రాజకీయ యుద్ధబేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) మార్చ్ 11 :

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ 92 వ జయంతి మార్చి 15 తేదీ సందర్భంగా బహుజన రాజ్యాధికార యుద్ధభేరి మహాసభకు సంబంధించిన హలో బహుజన – ఛలో బడంగ్ పేట్ వాల్ పోస్టర్ మరియు కరపత్రం విడుదల చేయడం జరిగింది బహుజన్ సమాజ్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు సంపత్ వేముగంటి జిల్లా ఇన్చార్జ్ రవి ముదిరాజ్ నియోజకవర్గ ఇన్చార్జ్ చిత్రం సురేష్ బిఎస్ పి నాయకులు సులిగిరి సంజన్న తదితరులు పాల్గొన్నారు



# కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి: కెఎల్ఆర్

## --కేంద్ర కొత్త చట్టాలతో కర్షకలోకానికి నష్టం

## --శ్రామికులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11 : పారిశ్రామిక అభివృద్ధితో పాటు కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు బుధవారం కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ఐఎన్ టియుసి కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కె ఎల్ ఆర్ మాట్లాడారు. కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత, ప్రాణ, ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల చట్టాలు, రక్షణపై అవగాహన పెంచుకోవాలని నూతనంగా ఎన్నికైన ఐఎన్ టియుసి నాయకులకు లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.



## కందుకూరు పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11 : కందుకూర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఇన్స్పెక్టర్ గా విచ్చేసిన వెంకటేశ్వర్లు ను అమీర్పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్సన్ పల్లి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎర్ర చంద్రమోహన్, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నేరాలను నిరోధించడం, అనుమానాస్పద కదలికలను గుర్తించడం, పౌరుల భద్రతకు భరోసా కల్పించడం శాంతి భద్రతలకు కృషి చేయాలని కోరారు. సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు.శాంతి భద్రతలను కాపాడటమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తామని ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, టెక్నాలజీని ఉపయోగించి పటిష్టమైన నిఘా పెడతామని వారు స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి శీఘ్ర పౌర సంస్కరణల పాలన భేష్..

## డి పి శ్రీనివాస్ రావు అంబేద్కర్ సేన తెలంగాణ కన్వీనర్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శీఘ్ర పౌర సంస్కరణల ద్వారా హైదరాబాద్ పట్టణ ప్రకృతి దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి డైనమిక్ పాలనకు తెలంగాణ నేడు హృదయపూర్వకంగా ప్రశంసలు అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వం తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి దిశగా పనిచేస్తుంది, అయినప్పటికీ విపరీతంగా వ్యాపించిన రోడ్‌సైడ్ పార్కింగ్ మన రోడ్లను ఇరుకున పెట్టింది. ప్రమాదాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అక్రమ పార్కింగ్‌ను నిర్మూలించడానికి, భారీ ఆదాయాన్ని సంపాదించడానికి, వేలాది మంది నిరుద్యోగ యువతను శిక్షణ పొందిన అటెండర్లుగా నియమించడానికి సమర్థవంతమైన చెల్లింపు రోడ్‌సైడ్ పార్కింగ్‌ను వెంటనే ప్రారంభించాలని డిపి శ్రీనివాస్ రావు కోరుతున్నారు అని కన్వీనర్ నొక్కి చెప్పారు. డిజిటల్ కియోస్క్‌లు, సిసిటివి , మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో కూడిన ఈ పరివర్తన దశ – ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది, ఫుట్‌పాత్‌లను తిరిగి పొందుతుంది. సిఎం రేవంత్ రెడ్డి యొక్క పీపుల్-ఫస్ట్ మోడల్‌ను జాతీయ ప్రమాణంగా పెంచుతుంది. డిపి శ్రీనివాస్ రావు నేతృత్వంలోని అంబేద్కర్ సేన పూర్తి మద్దతును ఇస్తుందని ప్రతిజ్ఞ చేస్తుంది. 30 రోజుల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. డిపి శ్రీనివాస్ రావు, కన్వీనర్, అంబేద్కర్ సేన, తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇస్తున్నారు మరియు 30 రోజుల్లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులు. పెనుళ్ళు, పెన్సిల్లు, పంపిణీ...



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 11

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం ప్రభుత్వ పాఠశాల బలోపేతనికి ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుమారుడు కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్ ఆదేశం మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి చిన్న కొండూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులు. పెనుళ్ళు, పెన్సిల్లు,అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె ఆర్ సి ఫౌండేషన్ చౌటుప్పల్ టీమ్,ఊదరి రాకేష్,గూడపురి సందీప్,మలిగే నాని,గంగాదేవి శివ,గట్టు హరిసుందర్,ఎండీ అంతు,ఎండీ రెహాన్,మొగుదల చరణ్, తదితరులు పాల్గొన్నారు..

## ఓహెచ్ఆర్ ట్యాంక్ క్లినింగ్...



డిండి మార్చి 11 వార్త మిర్రర్::::డిండి మండలంలోని ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామధేను గౌరారం గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగు నీటిని అందించాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య,గ్రామ వార్డు సభ్యులు దర్శనం విష్ణు లు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఓ హెచ్ ఆర్ ట్యాంక్ ను క్లినింగ్ చేయించారు.ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి,ట్యాంక్ క్లినింగ్ చేసి, బ్లీచింగ్ పౌడర్ వేసి ఉంచాలని,పారిశు ధ్య పనులు చేయాలని ఈ సందర్బంగా సిబ్బందికి తెలిపారు.ప్రజా పాలనలో ప్రజల అవసరాల కనుగుణంగా పాలన సాగుతుందని వారు అన్నారు.



## కస్తూరి ఫౌండేషన్ సహకారంతో పదో తరగతి

### విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

సంస్థాన్ నారాయణపూర్ మార్చ్ 11 ( వార్త మిర్రర్ ): నారాయణపూర్ మండలం, గుడిమల్కా పురం కస్తూరి ఫౌండేషన్ సహకారంతో సంస్థాన్ నారాయణపూర్ మండలం గుడిమల్కాపురం గ్రామంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జాయింట్ రీబాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా భావంతో ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న అంతటి ధనరాజ్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా అంతటి ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.విద్యార్థులకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చిత్ర సేన రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, సంపంగి ఇద్దయ్య, సాహెబ్, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ కొరత...

### ఇబ్బందులలో హాస్టల్ నిర్వాహకులు..

### ప్రభుత్వ జోక్యం కోరిన ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైదరాబాద్ నగరంలో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వేలాది హాస్టల్ నిర్వాహకులు, లక్షలాది మంది అతిథులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ (టీఎస్ఐటి సిహెచ్ఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంపై అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికాశ్రీ విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాతా కరుణాకర్ మాట్లాడుతూ.. సమస్య తీవ్రతను వివరించారు. హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 11 వేల హాస్టళ్లు ఉండగా, వాటిలో దాదాపు 10 లక్షల మంది అతిథులు నివసిస్తున్నారని తెలిపారు. అయితే అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు . గ్యాస్ డీలర్లు ఇప్పటికే సుమారు 35 శాతం ధర పెంచినప్పటికీ, నిన్నటి నుంచి సరఫరాను పూర్తిగా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణలో గ్యాస్ ప్రాణవాయువులాంటిదని, గ్యాస్ లేకపోవడం వల్ల వంటలు చేయడం అసాధ్యంగా మారిందని అన్నారు. ఒక సిలిండర్ ద్వారా రోజుకు సుమారు 309 మందికి మాత్రమే భోజనం తయారు చేయగలమని, ప్రస్తుతం సరఫరా లేకపోవడం వల్ల అల్పాహారం, భోజనాల ఏర్పాటులో తీవ్ర సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. డీలర్లతో చర్చలు జరిపినా సమస్యకు సరైన పరిష్కారం దొరకలేదని, కనీసం నామమాత్రంగా అయినా గ్యాస్ సరఫరా చేయాలని కోరామని చెప్పారు. అవసరమైతే డొమెస్టిక్ గ్యాస్ ద్వారా అయినా హాస్టళ్లకు తాత్కాలికంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్లను ప్రాధాన్యత రంగంగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని సరిపడ గ్యాస్ అందించాలన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన ఈ సమస్యను ప్రభుత్వము అత్యవసరంగా పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ మహిధర్, నాయకులు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, సూర్య, ప్రతాప్ రెడ్డి, వర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11 : మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసీ మీర్పేట్ ప్రాంతంలో పారిశుద్ధ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖపై పూర్తి అవగాహన లేకుండా పారిశుద్ధ కార్మికులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు సుమారుగా 4 వేల చెత్త ఆటోలు అందించడంతో పాటు సంవత్సరానికి రెండుసార్లు వేతనాలు పెంచి, వారి ఆరోగ్యం కోసం అనేక సదుపాయాలు కల్పించామని గుర్తుచేశారు.కరోనా కష్టకాలంలో మనమంతా ఇళ్లలో ఉండగా ప్రజల ఆరోగ్యం, శుభ్రత కోసం రోడ్లపై పనిచేసింది పారిశుద్ధ కార్మికులేనని, వారి సేవలను మరచిపోవద్దని ముఖ్యమంత్రికి హితవు పలికారు.అంతేకాకుండా ఈ పారిశుద్ధ కార్మికులకు గడిచిన రెండు సంవత్సరాలుగా పీఎఫ్ డబ్బులు రావట్లేదని, ఇన్సూరెన్స్ లేదని మరియు వారికి తీసుకోవలసిన జాగ్రత్తల ప్రకారంగా అవేవీ సరిగ్గా అందించట్లేదని పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ జిహెచ్ఎంసీ డీసీ సరస్వతి, ఇతర అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి11

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పన కోసం ఉచితంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీ లో శిక్షణ పొందిన మహిళలకు ఆమె చేతుల మీదుగా లయన్స్ క్లబ్ భవనంలో సర్టిఫికెట్లు బుధవారం రోజున పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మొగుదాల పావని మాట్లాడుతూ, మహిళలను మహిళల్లో అపారమైన శక్తిసామర్థ్యాలు దాగి ఉంటాయని తెలిపారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది ఉండదని చెప్పారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ, కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు అందజేసిన సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకులలో రుణ సదుపాయం పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.తమ సంస్థలో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు మరింత శిక్షణ ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్ చారి, ట్రస్ట్ సెక్రెటరీ మోగుదాల రమేష్, సేవా సెక్రెటరీ అతహర్ పాష, ట్రెజరర్ సిలివేరు మంగయ్య, సభ్యులు ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొసనం రామ్ రెడ్డి బత్తిని రఘు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అవార్డు ను అందుకున్న మాద గోవర్ధన్ గౌడ్



పీ. ఏ.పల్లి మార్చి 11 వార్త మిర్రర్:

గౌరవ డాక్టరేట్ అవార్డు 2026 సంవత్సరమునకు గాను పి.ఏ.పల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన మాద గోవర్ధన్ గౌడ్ అందుకున్నాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో నుండే డా.బి.ఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద లను ఆదర్శం గా తీసుకొని సామాజిక సేవా దృక్పథంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అన్ని సేవా కార్యక్రమాలో చురుకుగా పాల్గొన్నాడు. కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాడు , మహిళా సాధికారత,యువత సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన మొదలగు అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేది.పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం తగు సహాయం అందించడంలో ముందు ఉండేది.వృద్ధులకు,పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది, మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వాహణ మొదలగు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసినాడు. ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసినారు. మార్చి 10 , 2026 వ తేదీన హైదరాబాద్ లోనిసిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డా. ఆకుల రమేష్ గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలనుండి సుమారు రెండు వందల మంది డెలిగేట్స్ హాజరు అయినారు. ఈ సందర్భంగా ఆకుల రమేష్ గారు మాట్లాడుతూ ముందు ముందు ఇలాంటి అవార్డు లు ఎన్నో అందుకోవాలని సూచించారు. అవార్డు గ్రహిత గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ నా యొక్క సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డా ఆకుల రమేష్ గారికి మరియు అందుకు సహకరించిన డా చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గారికి కృతజ్ఞలు తెలియజేశారు. ఈ అవార్డు రావడంతో నాకు సామాజిక సేవ పట్ల మరింత బాధ్యత పెరిగిందని, మా యొక్క సేవలను విశృతం చేస్తామని తెలిపారు.

## కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్





రేవంత్ రెడ్డి విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్::::::

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నుంచిబీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు:::::::::

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జ జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్::::::;::

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా,

కరెంట్, నీళ్లు కూడా సరిగా ఇవ్వలేని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మె ల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమ ర్శించారు. కేసీఆర్ అభి వృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయితే, రేవంత్ రెడ్డి విధ్వంసానికి కే రాఫ్ అడ్రస్ అయ్యారని వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల పాల నలో తెలంగాణను అ భివృద్ధి పథంలో నడిపించిన దార్శని క నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.బుధవారం నాడు దేవరకొండలో కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్యతో పాటు వందలా ది మంది నాయకులు బీఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నా రు. మాజీ మంత్రి, సూర్యా పేట ఎమ్మె ల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవ రకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సమ క్షంలో వీరంతా అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసంచేస్తూ పరిపాలన సాగిస్తోందని వారు ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తు న్నా రని మండిపడ్డారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో రై తు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నారని, కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా రైతులను ఆదుకు న్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రైతుబంధు డబ్బుల ను ఎగ్గొడుతూ దేవుళ్లపై ఒట్లు పెట్టి కాలం గడుపుతున్నారని రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో రైతులకు స్వర్ణయుగం వచ్చిందని, అన్న దాతలు ఎంతో సంతోషంగా జీవించారని చెప్పారు. అయితే ఇప్పు డు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని, సంక్షేమ పథకాలకు కోతలు పె ట్టారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలో మంత్రుల అవినీతి బయటపడుతోందని అన్నా రు.అధికారంలోకి రాకముందు కాం గ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమ లు కాలేదని విమర్శించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ 800 రోజు లు గడిచినా ఆ హామీల అమలు కనిపించడంలేదని అన్నారు.దళితులకు ఎస్సీ డిక్లరేషన్ పేరుతో 18 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, విద్యార్థు లకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ చది వితే ఆర్థిక సహాయం ఇస్తామని చె ప్పి నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని విమర్శించా రు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఏ టా రూ.20 వేల కోట్ల బడ్జెట్ కేటా యిస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపిం చా రు. రైతులకు రైతుబంధు రూ.15 వేలుగా పెంచుతామని, పంటల బీమా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు.అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి నా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. మహిళల ఖాతాల్లో ప్రతి నెల రూ.2,500 జమ చేస్తామని చెప్పి ఓట్లు తీసుకున్నారని, కానీ ఇప్పటి వరకు ఒక్క మహిళకు కూడా ఆ డబ్బు అందలేదన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాజీవ్ యువ వి కాసం వంటి పథకాలు కూడా అమలు కా లేదని తెలిపారు. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా ఇచ్చిన హామీలను అమలు చేసేలా నిధులు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వా రు డిమాండ్ చేశారు.అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తు న్నారని, తెలంగాణలో మళ్లీ కేసీ ఆర్ నాయకత్వం అవసరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.